**Strictly Confidential: (For Internal and Restricted use only)**
**Secondary School Examination-2020**
**Marking Scheme – TELUGU TELANGANA**
**(SUBJECT CODE : 089) (PAPER CODE : 57 )**

**General Instructions: -**

1. You are aware that evaluation is the most important process in the actual and correct assessment of the candidates. A small mistake in evaluation may lead to serious problems which may affect the future of the candidates, education system and teaching profession. To avoid mistakes, it is requested that before starting evaluation, you must read and understand the spot evaluation guidelines carefully.**Evaluation is a 10-12 days mission for all of us. Hence, it is necessary that you put in your best effortsin this process.**
2. Evaluation is to be done as per instructions provided in the Marking Scheme. It should not be done according to one's own interpretation or any other consideration. Marking Scheme should be strictly adhered to and religiously followed. **However, while evaluating, answers which are based on latest information or knowledge and/or are innovative, they may be assessed for their correctness otherwise and marks be awarded to them. In class-X, while evaluating two competency based questions, please try to understand given answer and even if reply is not from marking scheme but correct competency is enumerated by the candidate, marks should be awarded.**
3. The Head-Examiner must go through the first five answer books evaluated by each evaluator on the first day, to ensure that evaluation has been carried out as per the instructions given in the Marking Scheme. The remaining answer books meant for evaluation shall be given only after ensuring that there is no significant variation in the marking of individual evaluators.
4. Evaluators will mark( √ ) wherever answer is correct. For wrong answer 'X"be marked. Evaluators will not put right kind of mark while evaluating which gives an impression that answer is correct and no marks are awarded. **This is most common mistake which evaluators are committing.**
5. If a question has parts, please award marks on the right-hand side for each part. Marks awarded for different parts of the question should then be totaled up and written in the left-hand margin and encircled. This may be followed strictly.
6. If a question does not have any parts, marks must be awarded in the left-hand margin and encircled. This may also be followed strictly.
7. If a student has attempted an extra question, answer of the question deserving more marks should be retained and the other answer scored out.
8. No marks to be deducted for the cumulative effect of an error. It should be penalized only once.
9. A full scale of marks 0-80 has to be used. Please do not hesitate to award full marks if the answer deserves it.
10. Every examiner has to necessarily do evaluation work for full working hours i.e. 8 hours every day and evaluate 20 answer books per day in main subjects and 25 answer books per day in other subjects (Details are given in Spot Guidelines).
11. Ensure that you do not make the following common types of errors committed by the Examiner in the past:-
    - Leaving answer or part thereof unassessed in an answer book.
    - Giving more marks for an answer than assigned to it.
    - Wrong totaling of marks awarded on a reply.
    - Wrong transfer of marks from the inside pages of the answer book to the title page.
    - Wrong question wise totaling on the title page.
    - Wrong totaling of marks of the two columns on the title page.
    - Wrong grand total.
    - Marks in words and figures not tallying.
    - Wrong transfer of marks from the answer book to online award list.

- Answers marked as correct, but marks not awarded. (Ensure that the right tick mark is correctly and clearly indicated. It should merely be a line. Same is with the X for incorrect answer.)
- Half or a part of answer marked correct and the rest as wrong, but no marks awarded.

12. While evaluating the answer books if the answer is found to be totally incorrect, it should be marked as cross (X) and awarded zero (0)Marks.

13. Any unassessed portion, non-carrying over of marks to the title page, or totaling error detected by the candidate shall damage the prestige of all the personnel engaged in the evaluation work as also of the Board. Hence, in order to uphold the prestige of all concerned, it is again reiterated that the instructions be followed meticulously and judiciously.

14. The Examiners should acquaint themselves with the guidelines given in the Guidelines for spot Evaluation before starting the actual evaluation.

15. Every Examiner shall also ensure that all the answers are evaluated, marks carried over to the title page, correctly totaled and written in figures and words.

16. The Board permits candidates to obtain photocopy of the Answer Book on request in an RTI application and also separately as a part of the re-evaluation process on payment of the processing charges.

## AISSE-FEB/ MARCH 2020

## X CLASS II LANGUAGE

## MARKING SCHEME FOR (089) TELUGU TELANGANA

**Series: JBB** **SET – 4** **Code No:57**

10వ తరగతి ద్వితీయ భాషతెలుగు తెలంగాణ ప్రశ్నపత్రము – మూల్యాంకన కరదీపిక

| | |
|---|---|
| SECTION –A READING COMPREHENSION | 10 MARKS |
| SECTION – B WRITING | 14 MARKS |
| SECTION – C GRAMMAR | 24 MARKS |
| SECTION – D LITERATURE | 32MARKS |

విద్యార్థులు ప్రశ్నపత్రంలో కుడి పక్కన ఇచ్చిన కోడ్ నంబరును తప్పని సరిగా జవాబు పత్రంలో రాయాలి.

## మొత్తం మార్కులు –80

## విభాగము – ఎ (Section – A) 10 Marks

1. ఈ క్రింది గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి.

ప్రశ్నలకు జవాబులు **5X2=10**

1. ప్రజల బాధ్యతా రాహిత్యం వల్ల (ఆ) 2మా
2. స్వచ్ఛభారత్ సాకారం అయ్యేదిశగా (ఆ)2మా
3. పోగుపడ్డ చెత్తా చెదారం/మురికినీటి నిల్వలు,ప్లాస్టిక్ కవర్లూ (అ)గాని (ఇ) గాని2మా
4. ప్రజలందరూ (ఈ)2మా
5. స్వామీ వివేకానంద (ఇ)2మా

మొత్తం 10మా

## విభాగము –బి(Section – B) 14 Marks

2. లేఖారచన 1X6 =06

తేది, స్థలం రాసినందుకు ½మా

సంబోధన రాసినందుకు ½ మా

విషయ విస్తరణ, సరళమైన భాష, విరామచిహ్నాలు, వాక్యాలకూర్పు

అంశానికి తగిన భావ ప్రకటన 4మా

రాసిన వారి చిరునామా రాసినందుకు ½ మా

కవరుపై చిరునామా రాసినందుకు ½ మా

మొత్తం 6మా

24.02.2020,
భీమ్గల్లు (వేముగల్లు)

శ్రీయుత
జిల్లా కలెక్టరు గారికి,
నిజామాబాద్ జిల్లా,
నిజామాబాద్...

విషయము: మా గ్రామం(భీమ్ గల్లు)లో పచ్చదనం పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించమని అభ్యర్థించుటను గూర్చి....

ఆర్యా!

నమస్కారములు. నాపేరు మాధవి. నేను భీమ్ గల్లు(వేముగల్లు) నివాసిని. ఈ మధ్య తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం - పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మీరు దయతో ప్రారంభించాలి. మా గ్రామం విద్య మరియు సామాజిక విషయాలలో కొంచం వెనుకబడి ఉన్నది. మీ వంటి ఉన్నతాధికారులు తరచుగా వచ్చి సామాజిక బాధ్యతలను ప్రజలకు తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. జిల్లా స్థాయి అధికారిగా మీరు స్వయంగా ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తే, అది ప్రజలకు స్ఫూర్తిదాయకమై భవిష్యత్తులో కూడా కొనసాగించబడుతుంది.

కావున మాయందు, మాగ్రామము యందు ప్రత్యేక శ్రద్ధతో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని మీరు దయతో ప్రారంభించాలని మా గ్రామ ప్రజలందరి తరఫున కోరి ప్రార్థిస్తున్నాను.

<u>కవరు పై చిరునామా,</u>
శ్రీయుత జిల్లా కలెక్టరు కార్యాలయము,
నిజామాబాద్ జిల్లా,
నిజామాబాద్.

ఇట్లు,
మీ విధేయురాలు,
మాధవి,
భీమ్ గల్లు(వేముగల్లు),నిజామాబాద్ జిల్లా

ప్రక్రియారచన..దినచర్య

3. దినచర్య **1X4=04**

తేదీ రాసినందుకు ½ మా

సమయం రాసినందుకు ½ మా

విషయ విస్తరణ, సరళమైన భాష, విరామచిహ్నాలు, వాక్యాలకూర్పు

అంశానికి తగిన భావ ప్రకటన 3మా

24.02.2020,

రాత్రి 9.30 గం..

ఈ రోజు నాకు చాలా ఆనందంగా ఉంది. నేడు జరిగిన జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో మా జట్టు ప్రథమ బహుమతి పొంది, మొదటి స్థానంలో నిలిచింది. ఇది నాకు జట్టు పరంగానే కాక వ్యక్తిగతంగా కూడా ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఎందు కంటే విజేత అయిన ఈ రాష్ట్రస్థాయి జట్టుకు నేనే కెప్టెన్ గా ఉన్నాను. ఇదంతా మా వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహం మరియు అడుగడుగునా వారు మాకు అందించిన సహాయ సహకారాల వల్లనే సాధించగలిగానని అనుకుంటున్నాను. ఈ స్థితికి చేరుకోవడానికి నేను పడ్డ శ్రమ, కృషి,చేసిన సాధన ఫలించాయి.

అలాగే నాకు అడుగడుగునా తమ ప్రోత్సాహాన్ని అందించి ఈ స్థాయికి చేరుకోవడానికి మా తల్లిదండ్రులు ఎంతో సహాయ పడ్డారు. వారి రుణం తీర్చుకోలేనిది. గ్రామీణ ప్రాంతంలో ఉంటూ చదువుకునే విద్యార్థిని అవడం వల్ల మరియు క్రికెట్ లో జాతీయస్థాయిలో పోటీ ఎక్కువ ఉండడం వల్ల మాజట్టు సాధించిన విజయం సామాన్య మైనది కాదు. అట్లే మా పాఠశాలలో చదువుకుంటూ, ఆసక్తి ఉండి ఉన్నత స్థాయిలో క్రికెట్ ఆడాలనుకునే విద్యార్థులకు నాకు చేతనైన సహాయం చేసి, వారి అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నాను. ఇది నా ఒక్కడి విజయం కాదు. జట్టు సమిష్టి కృషి వల్లనే సాధ్యమైంది. కనుక నా జట్టు సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

-హరికృష్ణ.

4. ప్రక్రియా రచన వార్తానివేదిక **1X4=04**

ఊరుపేరు,తేదీరాసినందుకు ½ మా

శీర్షిక రాసినందుకు ½ మా

విషయానికి, వ్యక్తీకరణకు 3మా

మొత్తం 4మా

(ఇచ్చిన అన్ని ఆధారాలను ఖచ్చితంగా ఉపయోగించాలి.)

బడిపిల్లల సేవాభావం.

వరంగల్, ఫిబ్రవరి 24. చదువుకునే చిట్టిచేతులు అద్భుతాన్ని సృష్టించాయి. అవసరంలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించాయి. సమాజ సేవలో “మేము సైతం” అంటూ సేవాభావం చాటాయి.

స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మిగతా పాఠశాల విద్యార్థులందరితో కలసి నవంబరు 14 పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నిరుపేదలకు సేవ చేసారు.

చిరిగిన వస్త్రాలతో రోడ్ల ప్రక్కన ఉండే బిచ్చగాళ్ళు, చలికి వణుకుతున్న వృద్ధులు,అనాథలు,ఆకలితో అలమటిస్తూ దీనంగా చూస్తున్న స్త్రీలు, పిల్లలు మొదలైన వారికి తమ వంతుగా సహాయం చేసారు. దుస్తులు,దుప్పట్లు, పండ్లు, స్వీట్స్ వగైరా విరాణాలుగా సేకరించి, తమ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో అందించారు. ఈ విరాళాల సేకరణలో వ్యాపారస్థులు కూడా భాగస్వాము లయ్యారు.

పౌరులందరి సహకారం లభించడంతో ఈ కార్యక్రమం దిగ్విజయం అయింది. చిన్నవయసు లోనే సామాజిక బాధ్యతను తెలుసుకుని, ఆచరించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను నగర వాసులందరూ అభినందనలతో ఆశీర్వదించారు.

పవన్ కుమార్,

10 వ తరగతి,

ప్రభుత్వ పాఠశాల,

వరంగల్లు.

## విభాగము –సి(Section – C) 24 Marks

**5. ఛందస్సు** **3X1=03**

1. న,జ,భ,జ,జ,జ,ర (ఆ) 1మా
2. 11వ అక్షరం (ఈ)1మా
3. చంపకమాల (అ)1మా

మొత్తం 3మా

**6. అలంకారాలు** **3X1=03**

1. అర్థాంతర న్యాసాలంకారం (ఇ) 1మా
2. ఉపమాన ఉపమేయములకు చక్కని పోలిక చెప్పుట (ఈ)1మా
3. హిమాలయశిఖరాలు చుక్కలను తాకుచున్నవి. (ఆ)1మా

మొత్తం 3మా

**7. సమాసములు** **3X1= 03**

1. రూపక సమాసము (ఆ) 1మా
2. నాల్గు వేదములు (ఇ) 1మా
3. ఉభయ పదార్థ ప్రాధాన్యము (ఈ) 1మా

మొత్తం 3మా

**8. సంధులు** **3X1=03**

1. శ్రీమంతురాలు (ఇ)1మా
2. కట్టెదురు (ఇ)1మా
3. ద్వంద్వంబునం బదంబు పయి పరుషములకు గ,స,డ,ద,వలగు (ఈ)1మా

**9. సంధులు** **3X1=03**

1. ఆ,ఈ,ఏ (ఈ) 1మా
2. మోసపు మాటలు (ఈ)1మా
3. ఆహాహా (ఇ)1మా

10. పర్యాయపదాలు 3X1= 03

1. తావు,ప్రదేశాలు 1మా
2. సమరము,యుద్ధము 1మా
3. బంగారం, కనకం 1మా

మొత్తం 3 మా

11.జాతీయాలు 2X2=04

(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.)

జాతీయాలకు అర్థం రాసినందుకు 1మా

**జాతీయాన్ని అర్థవంతంగా ప్రయోగించినందుకు** 1మా

1. కొంగ జపం = మోసపూరిత నటన, నమ్మించి మోసం చేయుట,
2. సుగ్రీవాజ్ఞ = తిరుగు లేనిది, తప్పక నిర్వర్తించ వలసిన పని
3. కడుపు మంట = ఓర్వలేని తనం అసూయ, ఈర్ష్య
4. ఇల్లు గుల్లచేయు = పూర్తిగా నాశన మగుట, అనవసర ఖర్చు, పనికిరాని పని, వెనుక, ముందు చూడకుండా ఖర్చు చేయడం మొత్తం 4మా

**12. సామెతలు** **2X1=02**

(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.)

సామెతలకు అర్థాలను రాయాలి. సందర్భాన్ని వివరించినా పూర్తి మార్కులు ఇవ్వాలి. ఒక్కొక్క దానికి ఒక మార్కు.

1. ఎంత ప్రయత్నించినా ఉపయోగం లేని పని గురించి చెప్పే సందర్భంలో వాడతారు.
2. తమకున్న దానికి సంతృప్తి పడకుండా ఎదుటి వానికి ఉన్నదాన్ని గురించి ఆశించడం అన్న అర్థంలో వాడతారు.
3. ఏ పనినైనా తాను చేయక, ఎదుటి వానిని కూడా చేయనీయని సందర్భంలో వాడతారు.
4. ఎవరి స్థితిగతులు, లేదా పిల్లలు, లేదా లోటుపాట్లు వారికి ఇష్టంగానే ఉంటాయి అనే అర్థం లో వాడతారు. తల్లికి బిడ్డ అవకరాలు,అవగుణాలు కనపడవు,ఎవరిది వారికే గొప్పగా కనిపించుట

## విభాగము –డి(Section – D) 32 Marks

**13. గద్యభాగ ప్రశ్నలు** **2X3=06**

(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.)

క్రింద ఇవ్వబడినవి జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. మూడు మార్కులవీ మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **కనీసం మూడు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.** సుమారు నూరేసి పదాల్లో జవాబులు రాయాలి.

1. కొత్తబాట పాఠం ఆధారంగా పల్లెలో వచ్చిన మార్పులు ....
   1. పూర్వం పల్లెల్లో భూస్వాముల పెత్తందారీ తనం ఉండేది. పేదల శ్రమను, పంటలను దోచుకునే వారు. తక్కువ కులాలవారిని, స్త్రీలను బానిసలుగా చూసేవారు.
   2. కులమత భేదాలు, దోపిడీలు, దౌర్జన్యాలతో పేదప్రజలను హింసిస్తూ ఉండేవారు.
   3. కానీ నేడు ప్రజలు తెలివి తెచ్చుకుని భూస్వానులపై తిరుగుబాటు చేశారు. ప్రజలంతా కలసికట్టుగా ఉండి, కష్టపడి పనిచేసి సంపాదించిన సొమ్మునుతింటూ బానిసత్వంనుండి విముక్తిని పొందారు.
   4. స్త్రీలు ధైర్యంగా బయటకు వస్తున్నారు. పేద ధనిక భేదాలు, కులమత భేదాలు లేక అందరూ సమభావంతో స్వేఛ్ఛగా, సంతోషంగా ఉంటున్నారు.

2. అందరు యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ అధ్యక్షత వహించడమేమిటి....

1. ఒకరోజు సామల గారు పెద్ద కాళోజీ వర్ధంతి సభలో పాల్గొన్నారు. ఎందరో యూనివర్సిటీ ఆచార్యులుండగా ఒక రిటైర్డ్ రెవెన్యూ ఆఫీసర్ ఆ సభకు అధ్యక్షత వహించారు.

2. బహుశా కాళోజీలకు ఆ ఆఫీసర్ స్నేహితుడేమో అనుకున్నారు.

3. రెవెన్యూ ఆఫీసర్ చక్కని వరంగల్లు ప్రాంతీయ తెలుగులో ఎక్కువ సంస్కృత ఇంగ్లీషు, ఉర్దూ పదాల జోలికి వెళ్ళకుండా మాట్లాడారు.

4. దాంతో ఆ ఆఫీసర్ ను ఎందుకు అధ్యక్షుణ్ణి చేశారో అర్థమైంది. యూనివర్సిటీ ఆచార్యులు, రెవెన్యూ ఆఫీసర్ కన్నా బాగా మాట్లాడతారని రచయిత ఉద్దేశ్యం..

3. గోలకొండ పట్టణపాఠ్యభాగ సంక్షిప్త సారాశం ....

1. గోలకొండ దుర్గం మూడు కోటలు, ఏడుమైళ్ళ కైవారం 87 బురుజులుతో ఉంటుంది. దీని నిర్మాణకర్త ఆజంఖాన్ అనే ఇంజనీర్.
2. పట్టణంలో జనసమ్మర్దం ఎక్కువ. రాజభవనాలు పడమటిలో ఉండేవి. కుతుబ్షాలు దీన్ని అందంగా నిర్మించారు.
3. పట్టణంలో నగీనాబాగ్, షాహిమహలు, దిల్ కుషా అనే రాజభవనాలుఉండేవి. మిద్దె తోటలు, అందమైన ఉద్యాన వనాలు ఉండేవి.
4. గోలకొండ లో 40 వేల ఇళ్ళు, 2 లక్షల ప్రజలు ఉండేవారు. కటోరా హవుసు నుండి ప్రజలకు మంచినాటి సరఫరా జరిగేది.
5. బజారులో అన్ని వస్తువులు దొరికేవి.సరకులు బంజారా దర్వాజా గుండా వచ్చేవి. ఉమ్రావులు డాబుగా ఊరేగేవారు. ప్రజలు వినోదాలతో భోగలాలసులై ఉండేవారు.

4. సంపాదకీయాలకు సామాన్య వార్తాంశాలకు మధ్య తేడాలు..

1.సంపాదకీయాలు సృజనాత్మకంగా ఉండాలి. రచన సరళంగా సూటిగా నిష్కర్షగా సాధికారికంగా సులభ గ్రాహ్యంగా ఉండాలి.

2.ఆసక్తిని కల్గించే ఎత్తుగడ, వివరణ, ముగింపు అవసరం.

3. వార్తారచనలో కల్పనలు, అతిశయోక్తులు ఉండరాదు.

4. భాష చాలాసరళంగా ఉండాలి. చిన్నచిన్నవాక్యాల్లో చిన్నపదాల్లో భావాన్ని సూచించాలి.

( జవాబులలో ఇవికాక అదనపు సమాచారం రాసినా, సరిచూచి మార్కులు ఇవ్వాలి)

14. గద్యభాగము సంక్షిప్త ప్రశ్నలు **3X2= 06**

(నాలుగు ఇవ్వబడ్డాయి. మూడు రాయాలి.)

క్రింద ఇవ్వబడినవి జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. రెండు మార్కులవీ మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **కనీసం రెండు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.** సుమారు అరపై పదాల్లో జవాబులు రాయాలి.

1.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జాతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టం...

1. తెలంగాణ పోరాటం గమ్యాన్ని చేరిన క్షణం. అద్భుతమైన క్షణం. మూడుతరాల పిల్లల కన్నుల నుండి ఆనంద బాష్పాలు కారడం..

2. పోరాట జ్ఞాపకాలు, ఆనందోత్సాహాలు కలిపి మనస్సును ఆర్ద్రంగా మార్చడం.. అందుకే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జాతి చరిత్రలో ఒక అద్భుత ఘట్టం

2.**అక్కడక్కడ నక్కలు అదను గాస్తున్న జాడలు కనపడుతున్నవి.....**

1. నక్కలు జిత్తుల మారివి. ఆహారం ఎక్కడ తేరగా దొరుకుతుందా అని చూస్తాయి.
2. సింహం పెద్దపులి వంటి జంతువులు వేటాడి తినగా నిగిలిన మాంసం కోసం పొదల్లోనుండి ఎదురు చూస్తాయి.
3. జంతువులు ఒకదానినొకటి చంపుకుంటే ఈ నక్కలు ఆరెండింటి మాంసాన్ని తినడానికి ఎదురు చూస్తాయని అర్థమైంది..

3.మనుమరాలి మాటలు విని తాతయ్య  అబ్బుర పడడం....

1. సామల సదాశివ గారి మనుమరాళ్ళకు తెలుగురాదు. హిందీ లో నుండి కొన్ని మాటలు అనువదించుకుని తెలుగులో మాట్లాడతారు..
2. లావణ్య తాతా ఇగ పటు నీ పాను, జర్దా డబ్బీ అని ప్రాంతీయభాషలో మాట్లాడింది. వరంగల్లు ప్రాంతీయభాష మనుమరాలికి పట్టుబడినందుకు తాతయ్య అబ్బుర పడ్డాడు.

4. నాటి తెలంగాణలో కూడా తెలుగుభాష ఉఛ్ఛస్థితిలోఉందని చెప్పగల కారణాలు....

1. గోలకొండ పాదుషాలలో ఇబ్రహీం కుతుబ్ షా విద్యాప్రియుడు...విజయనగర ఆస్థానంలో పెరగడం వల్ల, తెలుగుభాష పై అభిమానంతో కవిపండితులను పోషించాడు. మరింగంటి సింగరాచార్య మహాకవిని ఘనంగా సత్కరించాడు. గంగాధరకవి తపతీ సంవరణోపాఖ్యానాన్ని రచించి,ఇబ్రహీం కులీ కుతుబ్ షా కు అంకితం ఇచ్చాడు.

2. ఇతని సేనాని అమీర్ ఖాన్ పొన్నగంటి తెలగనార్యుని అచ్చ తెలుగు కావ్యం యయాతి చరిత్రను అంకితం తీసుకున్నాడు.

దీనిని బట్టి నాటి తెలంగాణలో కూడా తెలుగుభాష ఉఛ్ఛస్థితిలోఉందని చెప్పవచ్చు.

( జవాబులలో ఇవికాక అదనపు సమాచారం రాసినా, సరిచూచి మార్కులు ఇవ్వాలి)



15.ప్రతిపదార్థములు **1X6=06**

(రెండు ఇవ్వబడ్డాయి. ఒకటి రాయాలి.)

1. భవదీయార్చన ..........................సర్వేశ్వరా

1. సర్వేశ్వరా= లోకాలన్నింటికి ప్రభువైన ఓ సర్వేశ్వరా
2.భవదీయ+అర్చన= నీ యొక్క పూజ
3 చేయుచోన్ =చేసేటప్పుడు
4.ఎన్నన్=పరిగణించగా
5.ప్రథమపుష్పంబు=మొదటిపుష్పం
6.సత్యంబు=సత్య వచనము
7.రెండవ=రెండవదైన
8.పుష్పంబు=పుష్పం
9.దయాగుణంబు=దయను కల్గి ఉండడం
10.అతివిశిష్టంబు=మిక్కిలి గొప్ప(శ్రేష్ఠమైన)
11.ఏకనిష్ఠా=(నీ యందు)ఏకాగ్రతతో
12.సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందాధిక్యము
13.తృతీయపుష్పము=మూడవ పుష్పము
14.అది=ఆపూజ
15.భాస్వత్=మిక్కిలి ప్రకాశించే
16.భక్తి సంయుక్తి=భక్తితో కూడిన.
17.యోగవిధానంబు=అష్టాంగ యోగవిధి
18.అవి =భక్తితో కూడిన సత్యము,దయ ఏకాగ్రత
19.లేని పూజలన్=లేని పూజలను
20.మదిన్= నీ మనస్సు నందు.
21.కైకోవు=స్వీకరింపవు(గ్రహింపవు)

2.నీ యొడిలోన.....................మాతరో

1.మాతరో=ఓ తెలంగాణ తల్లీ
2.నీ+ఒడి లోనన్= నీయొక్క ఒడిలో(తొడపై)
3.కోటి=కోటి మంది
4.తెలుంగు కుర్రలన్= తెలుగు పిల్లలను
5.నిండుగన్=సంపూర్ణంగా(మంచి బలవంతులుగా)
6.పెంచితివి=పెంచావు,(పోషించావు)
7.ప్రాయము=యవ్వనం(ఆపిల్లలకు యౌవనం)
8.వచ్చినంతనె=రాగానే
9.కృపాణములు=(వారి చేతికి)కత్తులు
10.ఇచ్చితి=ఇచ్చావు
11.యుద్ధము+ఆడి=యుద్ధంచేసి
12.జగమ్ము=లోకము.
13.వాజ్రేయ=వజ్రము వంటి కఠినమైన
14.భుజాబలమ్ము=వారి భుజ బల పరాక్రమాలను
15.దరిసింపన్=చూచేటట్లు
16.నవాబుతోన్=నైజాం నవాబుతో
17.సవాల్ చేయుము=ప్రశ్నించు(ఎదిరించుము)
18. అటంటివి=అని అన్నావు
19.ఈ తెలుగు రేగడిలో =ఈ తెలంగాణ బంకమన్నులో (ఈ తెలుగు నేలలో)
20.జిగి=వన్నె(బలము)(కాంతి)
21. మెండు =అధికం .

**( తాత్పర్యములు రాయనక్కర లేదు. అన్వయక్రమము పాటించాలి. సంధి విసంధులు చూడాలి వీటికి 1 మా కేటాయించబడినవి. దాదాపుగా పద్యానికి 18 నుండి 20 పదాలు ఉంటాయి.సుమారు పదానికి ¼ మార్కు చొప్పున 5మార్కులు ప్రతిపదార్థానికి, అన్వయక్రమము, సంధి విసంధులకు 1మా కేటాయించాలి.)**

16. పద్యభాగప్రశ్నలు **2X3=06**

(నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు రాయాలి.)

(క్రింద ఇవ్వబడిన ప్రశ్నలలో రెండింటికి జవాబులు రాయాలి.జవాబులలో తప్పనిసరిగా ఉండవలసిన ముఖ్యమైన విషయాలు క్రింద ఇవ్వబడ్డాయి. వీటిని ప్రధానంగా చేసుకుని విద్యార్థి రాసిన జవాబును దిద్దవలసి ఉంటుంది. మూడు మార్కులవీ మరియు పాఠ్యాంశ ప్రశ్నలు కాబట్టి, **కనీసం మూడు ముఖ్యమైన పాయింట్లు ఉండడం తప్పనిసరి.** సుమారు నూరేసి పదాల్లో జవాబులు రాయాలి.)

1. శుక్రాచార్యునకు బలి చక్రవర్తి ఇచ్చిన సమాధానం

1.మహాత్మా మీరునిజం చెప్పారు. ఇది గృహస్థ ధర్మం.ఏదడిగినా ఇస్తానని చెప్పి,మాట తప్పడం కన్నా పాపం లేదు.

2.అసత్యవాదిని భూదేవి మోయలేనని చెప్పింది. మానధనులకు సత్యవచనంతో బ్రతకడం మంచి మార్గం.

3.దాతలకు మంచి గ్రహీత దొరకడం అదృష్టం. పూర్వం ఎందరో రాజులున్నారు. వారెవ్వరూ సంపదలను మూటగట్టుకు పోలేదు. శిబి వంటి దాతలను లోకం మరువలేదు.

4.విష్ణువే స్వయంగా వచ్చి అడిగితే తప్పక దానం ఇవ్వాలి. నాకు నరకమే వచ్చినా, దుర్మరణం కలిగినా, వంశం నశించినా, వచ్చిన వాడు త్రిమూర్తులలో ఎవరైనా,నా నాలుక తిరుగదు. మానధనులు మాట తిరుగరు.

2. నగరజీవనం ఎలా ఉన్నది రచయిత వర్ణన.....

1. నగరంలో అరణ్యపు హోరు, నయాగరా దుమికినట్లు, ఢంకా మోగినట్లు నాలుగు రోడ్ల కూడలిలో వినిపిస్తుంది.

2. పల్లెలు వదిలి వచ్చిన ప్రజలు ఇనప్పెట్టెల్లాంటి నగరాల్లో ఊపిరి సలుపని బ్రతుకులు బతుకుతున్నారు.

3. పువ్వుల్లాంటి పిల్లలు నగరాల్లో బస్సుల మీద, పేవ్ మెంట్ల మీద, రిక్షాల్లోను కాన్వెంటులకు వెడుతున్నారు. ఇక్కడ దరిద్రము, సంపద సమాంతర రేఖలుగా ఉంటాయి.

4. నగరంలో ఎవరికీ తీరిక దొరకదు,కోరికలు తీరవు. నగరాల్లో రోడ్లకు మరణం నాలుగు వైపులు. నగరం ఒక రసాయన శాల . ఒక పద్మ వ్యూహం.

3.భిక్ష పాఠ్యభాగం సంక్షిప్త సారాంశం...

1. వ్యాసుడు సకల విద్యలకూ గురువు.పది వేలమంది శిష్యులతో కలిసి కాశీ వీధుల్లో భిక్షాటన చేసేవాడు. ఏవో కారణాల వల్ల రెండు రోజులు ఆయనకు భిక్ష దొరకలేదు.

2.వ్యాసుడు కోపంతో భిక్షాపాత్రను నడివీధిలో పగులగొట్టి, కాశీ నగరాన్ని మూడు తరాలపాటు ధనం,మోక్షం,విద్య లేక పోవుగాక అని శపించబోయాడు.

3.ఇంతలో పార్వతీదేవి ఒక సామాన్య స్త్రీ రూపంలో వ్యాసుని మందలించి, తమ ఇంటికి భోజనానికి రమ్మన్నది. వ్యాసుడు తనతో పాటు పది వేలమంది శిష్యులున్నారని,వారు తినకుండా తాను తిననని చెప్పాడు.పార్వతి వారినికూడా తీసుకుని రమ్మన్నది.

4.వ్యాసుడు శిష్యులతో కలసి గంగలో స్నానం చేసి వచ్చాడు. పార్వతి వారందరికీ భోజనశాలలో పంక్తి భోజనం పెట్టింది.

4. జీవన భాష్యం పాఠం ద్వారా సినారె చెప్పదలచిన అంశములు.....

1. లక్ష్యాన్ని సాధించాలని బయలు దేరితే ఎన్నో కష్టాలు అడ్డంకులు ఎదురవుతాయి. భయపడకుండా ముందుకి వెడితే విజయం లభిస్తుంది.

2. ప్రయత్నం చేయకుండా నిరాశ పడవద్దు. నలుగురు మనుష్యులు కలిసి జీవిస్తేనే అది ఊరు అవుతుంది.

3. ఎంత ఎత్తుకు ఎదిగినా విధి పెట్టే పరీక్షలకు అందరూ తల వంచాలి.

4. పేరు ప్రఖ్యాతులు, బిరుదులు, సత్కారాలకు విలువ లేదు. నిస్వార్థంతో త్యాగం చేసిన వారి పేరు మాత్రమే చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుంది.

17. ఉపవాచక ప్రశ్నలు **2X4=08**

క్షుణ్ణ అధ్యయనం ద్వారా విద్యార్థులు రామాయణం నుండి నేర్చుకున్న విషయాలను కూలంకషంగా రాయాలి. అడగబడిన ప్రశ్న అనువర్తిత అంశమా, జ్ఞానాత్మకమైన అంశమా, అవగాహనకు చెందినదా, నైపుణ్యములు ఏమి నేర్చుకోగలము అన్న అంశమా, నిజ జీవితంలో ఈ అంశాలను ఎంత వరకు వినియోగించ గలమో గ్రహించి ఆయా అంశాలను ప్రశ్నలకు అనుగుణంగా సమర్థవంతంగా జవాబులు రాయాలి.

ఇవి అనువర్తిత అంశాలకు చెందినవి కావున తదనుగుణమైన జవాబులు ఆశించడమైనది.

## 1. వాల్మీకి మహర్షి రామాయణ రచనకు శ్రీకారం చుట్టిన విధము...

1. నారద మహర్షి ఒకసారి వాల్మీకి ఆశ్రమానికి వచ్చాడు. సకల గుణగణ సంపన్నుడు శుభలక్షణ సంపన్నుడు అయిన వ్యక్తి ఈ లోకంలో ఎవరైనా ఉన్నారా అని అడిగాడు. నారదుడు రాముని గురించి చెప్పి బ్రహ్మలోకం వెళ్ళిపోయాడు.

2. వాల్మీకి రామకథను గురించి ఆలోచిస్తూ, శిష్యులతో కలసి తమసా నదీ తీరానికి స్నానానికి వెళ్ళాడు. అక్కడ క్రౌంచ పక్షుల జంటలోని మగ పక్షిని ఒక వేటగాడు బాణంతో కొట్టి చంపాడు. ఆ దృశ్యాన్ని చూచిన వాల్మీకి హృదయం శోకంతో నిండి, ఆ శోకం మా నిషాద అనే శ్లోక రూపంలో ఛందోబద్ధంగా వెలువడింది.

3. తన ఆశ్రమానికి వచ్చిన బ్రహ్మదేవునికి ఉపచారాలు చేస్తున్న వాల్మీకి హృదయంలో ఆ శ్లోకమే ప్రతిధ్వనించింది.

4. బ్రహ్మ చిరునవ్వు నవ్వుతూ నీవు పలికింది శ్లోకమే. ఆ ఛందస్సులోనే రామాయణం రాయి. ఈ లోకంలో నదులు,పర్వతాలు ఉన్నంత కాలం ప్రజలు రామాయణాన్ని కీర్తిస్తారు. అని చెప్పాడు.

ఇలా రామాయణ రచన జరిగింది.

## 2. సీతారాముల వనవాసం, అరణ్యకాండ...

1. తండ్రి ఆజ్ఞ మేరకు కైక ద్వారా సీతారాములు అరణ్యవాసానికి బయలు దేరారు. ప్రజలు దుఃఖభారంతో వారిని అనుసరించారు. ఆ రాత్రి ప్రజలు నిద్రిస్తూండగా రాముడు రథంపై బయలుదేరి శృంగిబేర పురం చేరాడు. గుహుని ఆతిథ్యం స్వీకరించి, గంగను దాటి భరద్వాజాశ్రమం చేరారు.

2. భరద్వాజుని సూచన మేరకు చిత్రకూటం చేరి నివాసంచేసారు సీతారామలక్ష్మణులు. భరతునికి పాదుకాపట్టాభిషేకానికి అనుమతిచ్చి, దండకారణ్యం చేరారు. విరాధుని శాపవిమోచనం చేసి శరభంగ మహర్షిని దర్శించగా ఆయన సుతీక్ష్ణ మహర్షిని దర్శించమన్నాడు.

3. తరువాత వరుసగా సుతీక్ష్ణ, అగస్త్యమహర్షులను కలిసి పంచవటి చేరారు. పంచవటిలో ఉండగా శూర్పణఖ, అకంపనుల మాటలతో రావణుడు సీతను అపహరించడానికి నిర్ణయించాడు.

4. మారీచుడు బంగారు లేడిగా మారి సహాయం చేయగా, రావణుడు మాయా సన్యాసి వేషంలో,రామలక్ష్మణులు లేని సమయంలో సీతను అపహరించాడు.

5.సీతను వెదకుతూ రామలక్ష్మణులు,వరుసగా జటాయువును చేరదీసి,కబంధుని వధించి, శబరి ఆశ్రమాన్ని, పంపా సరస్సుని చేరారు.

## 3.త్రిజట సీతను ఓదార్చి, భవిష్యత్తును గూర్చి చెప్పుట....

1. త్రిజట విభీషణుని కూతురు. సీతకు వ్యతిరేకంగా ఉన్న రాక్షస స్త్రీలను అదిలించింది. తనకు వచ్చిన కలను చెప్పింది.

2. వేయి హంసలతో కూడిన పల్లకి మీద రామలక్ష్మణులు కూర్చొన్నారు. సీత సముద్రం మధ్యన ఒక తెల్లని పర్వతం పై కూర్చున్నది.

3. నూనె పూసిన శరీరంతో రావణుడు నేలపై పడి ఉండడాన్ని, ఒక స్త్రీ శరీరమంతా బురద పూసుకుని రావణుడిని దక్షిణ దిశగా లాక్కు పోవడాన్ని కలలో చూసింది.



4. వరాహం మీద రావణుడు, మొసలి మీద ఇంద్రజిత్తూ, ఒంటె మీద కుంభకర్ణుడు దక్షిణ దిశగా పోవడం చూశాను. దీనివల్ల సీత కోరిక సిద్ధిస్తుందని, రావణ వినాశం తప్పదనీ, శ్రీరామునికి జయం కలుగుతుందనీ త్రిజట సీతకు ధైర్యం చెప్పింది.

## 4. హనుమంతుడు చేసిన సాహస కార్యాలు....

1. హనుమంతుడు సర్వదేవతలకు నమస్కరించి, మహేంద్రగిరిపైనుండి లంకకు చేరాడు. లంకిణిని కూల్చి, రావణాంతఃపురంతో సహా లంక మొత్తం సీతను గురించి వెతికాడు.

2. చివరికి అశోక వనంలో మలిన వస్త్రాలతో, కృశించిన శరీరంతో, కాంతివంతమైన ముఖంతో గల స్త్రీని చూచి ఆమె సీత అని గుర్తించాడు. రావణబలం గురించి తెలుసుకోవడానికి రాక్షస సైన్యంతో యుద్ధం చేసి,లంకను తగులబెట్టాడు.

3. రామునిచే వారధిని నిర్మింప చేసి రావణునితో యుద్ధానికి సిద్ధంచేసాడు. యుద్ధంలో ఎందరో రాక్షస వీరులను సంహరించాడు.

4. సంజీవని పర్వతాన్ని తెచ్చిలక్ష్మణున్ని బ్రతికించాడు.తమ పరాక్రమంతో, బలంతో శత్రువైన రావణుని ప్రశంసలు సైతం పొందాడు. గొప్పవీరుడు, స్వామికార్య ధురంధరుడు, సాహసవంతుడు, మహాబలవంతుడు, మరియు శ్రీరామ భక్తుడు.. హనుమంతుడు.

()()()()()()()()()()()()()()()()()()

## ( సాధారణ సూచలు, నియమాలు.)

అక్షర దోషాలకు, వాక్య దోషాలకు, భావ దోషాలకు మార్కులు తీయబడతాయి. ఇవి ప్రధానంగా ప్రశ్న జవాబులు, ప్రక్రియలలో ఎక్కువ.

ప్రతిపదార్థములు అన్నీ సరైన జవాబులైతేనే పూర్తి మార్కులు ఇవ్వాలి.

ఏకవాక్య జవాబులు, లక్ష్యాత్మక జవాబులు , బహుళైచ్ఛిక జవాబుల విషయంలో ఈ దోషాలు పరిగణించ వలసిన పని లేదు.

ప్రశ్న పత్రము నందు ఉన్న  ముద్రణా దోషాలు ప్రశ్న యొక్క అసలు అర్థాన్ని తప్పించుట లేదు కనుక సరియైన జవాబులకే మార్కులు ఇవ్వాలి.